RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి: 08 బుధవారం సంపుటి : 29 సంచిక : 07


## ముక్కోటి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందుల

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 07)



ఈ నెల 9న ముక్కోటి ఏకాదశి సందర్భంగా మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానంలో జరిగే ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే దేవాలయానికి వెళ్ళి అక్కడి ఏర్పాట్లను పరిశీలించి, ఈఓ గొలమారుకు పలు సూచనలు చేశారు. ఉత్తర ద్వారం వద్ద భక్తులకు తగు ఏర్పాట్లపై చర్చించారు. క్యూలైన్లు, విఐపి దర్శనం గురించి పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ నారాయణరావు, టీడీపీ నాయకులు ఆలంపల్లి శ్రీనివాసులు, మొద్దు వెంకటరెడ్డి , సీఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల

# పాపం పండే రోజు వస్తోంది

### - మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి

అగ్నిన్యూస్,కొనకనమిట్ల (జనవరి7)



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహణ అని శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తెలిపారు. కొనకనమిట్ల మండలంలోని నాగంపల్లిలో మంగళవారం నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ కబ్జాదారుల పాపం పండే రోజు వచ్చిందని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో భూ(భక్షన) రక్షణ చట్టమంటూ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి భూ వ్యవస్థను, రెవిన్యూను శాఖను కొత్త కొత్త చట్టాలు తీసుకొచ్చి అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. వాటిని చక్కదిద్దేందుకు అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు కూటమి ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను అన్నిచోట్ల 30 రోజులు పాటు నిర్వహించేందుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వంపై ఎవరైనా మాట్లాడితే కేసులు పెట్టడం భూములు స్వాధీనం చేసుకోవడం రికార్డులు మార్చడం వన్ బీ లు మార్చేయడం అంటే వాటితో భయపెట్టారని ఎంతోమంది బాధితులు ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే అన్నారు. వాటన్నింటి లెక్క తేల్చి అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూసేందుకు ఈ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అసైన్డ్ భూములు, భూ కబ్జాలకు పాల్పడిన వారందరికీ ఖబడ్దార్ ఇక నుంచి అసలైన లబ్ధిదారులకు అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని ముందే చెప్పాం దాని ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. ఇకనుంచి కబ్జాదారులకు బ్యాండ్ బాజా తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా మీ మనస్సాక్షికి అనిపిస్తే ఆక్రమణ భూములను ప్రభుత్వానికి అప్పగిస్తే కొంతైనా శిక్ష నుంచి ఉపశమనం కలిగించే అవకాశం ఉందని అటుగా ఆలోచన చేయాలని లేని పక్షంలో తగిన విధంగా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కమీషనర్ తీరుపై సచివాలయ సిబ్బంది నిరసన

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 07)



మున్సిపల్ కమిషనర్ డి వి నారాయణరావు ఉద్యోగుల పట్ల ప్రవర్తిస్తున్న తీరుకు వ్యతిరేకంగా మంగళవారం సచివాలయం సిబ్బంది కమిషనర్ కార్యాలయము వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. శానిటరీ, ఎన్విరాన్మెంటల్ సెక్రటరిని కమిషనర్ దుర్భాషలాడి కొట్టడానికి వచ్చారని, ఇప్పటికే కమిషనర్ ప్రవర్తనతో విసుగు చెంది కొంత మంది సెక్రటరీలు సెలవుపై వెళ్లారని నచివాలయ ఉద్యోగులు నిరనన సందర్భంగా తెలియజేశారు. కమీషనర్ నారాయణరావు ఏకపక్ష నిర్ణయాలతో విసిగిపోయిన సచివాలయ ఉద్యోగులు అసహనంతో ఎన్జీవో లకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్జీఓ సంఘం నేతలు శ్రీనివాసశాస్త్రి, శ్రీనివాసులు తదితరులు, కమీషనర్ నారాయణరావుతో చర్చలు జరిపారు.

## ప్రభుత్వ కార్యాలయాలలోనే రాజకీయాలు?



- నువ్వు నాకు నచ్చట్లేదు అందుకే నీకు నోటీసు ఇస్తున్న...
- నన్ను డైరెక్టుగా మాత్రమే కలవండి అంటున్న ఆ తహసిల్దార్...
- ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా అధికారుల పనితీరు..

*అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (జనవరి07)*

నియోజకవర్గంలోని ఓ తహసిల్దార్ కార్యాలయము రాజకీయాలకు కేంద్రబిందువుగా మారింది.గతంలో నియోజక వర్గంలోని కొందరు ఉన్నతాధికారులు సైతం రాజకీయాలు చేశారని కానీ కార్యాలయంలో జరుగుతున్న రాజకీయం నిజంగా అధికార ప్రభుత్వం వద్ద కూడా లేదేమో అన్న అనుమానం కలుగుతుంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కూటమి గా కలిసికట్టుగా అందర్నీ కలుపుకొని పోవాలని ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించాలని ముఖ్యంగా పేదల అర్హుల సమస్యల పరిష్కారంలో మీనమేషాలు లెక్కించవద్దని నిత్యం రివ్యూ చేపడుతుంది. కానీ... నియోజకవర్గంలోని తహసిల్దార్ కార్యాలయం మాత్రం వారు అలాగే చెబుతారు మేము ఇలాగే చేస్తామంటూ వారికి నచ్చిన రీతిలో డబ్బున్న వారికి ఒకలా, పేదలకు మరొకల వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఎవరికైనా రెవిన్యూ పరిధిలో సమస్య వస్తే ముందుగా సంబంధిత విఆర్ఓ ను సంప్రదిస్తారు. వాటిని చూసిన తర్వాత సంబంధిత విఆర్ఓ కార్యాలయం పంపుతారు. కానీ ఈ తహసిల్దార్ కార్యాలయంలో మాత్రం అన్ని జాంతానై, నేరుగా నా వద్దకే రావాలంటూ ఒక అధికారి ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. మరొక అధికారి అయితే నేరుగా నన్నే సంప్రదించాలని ఆదేశాలు జారీ చేసి అందిన గాడికి దండుకుంటున్నారనే వార్తలు నియోజకవర్గంలోని ఆ తహసిల్దార్ కార్యాలయంలో వినపడడంతో పాటు కనపడుతున్నాయి. ప్రస్తుత స్థానం పదిలంగా లేదు అన్న రీతిలో అధికారి ఉన్న కాడికి దండుకున్నట్లు సమాచారం. సమస్యలతో కార్యాలయానికి హాజరయ్యేవారు ముఖ్యంగా ముడుపులు చెల్లించుకునే వారు మాత్రమే నన్ను సంప్రదించాలని క్రింది స్థాయి వారికి హుకుం జారీ చేశారని

(మిగతా 2 లో..)

## అగ్ని క్యాలెండర్ ను ఆవిష్కరించిన సర్పంచ్ వెంకటలక్ష్మీ

అగ్ని న్యూస్; త్రిపురాంతకం (జనవరి 07)



అగ్ని న్యూస్ యర్రగొండపాలెం నియోజకవర్గ క్యాలెండర్ని త్రిపురాంతకం సర్పంచ్ వెంకటలక్ష్మీ ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక సచివాలయంలో ఆమె, పంచాయతీ కార్యదర్శి, ఇన్చార్జి ఈఓఆర్డీ వెంకట సుబ్బయ్య,అగ్ని పత్రిక ఎడిటర్ కాళంరాజు రామకృష్ణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సమస్యలను అగ్ని మీడియా చక్కగా వెలుగులోకి తీసుకువస్తుందని కితాబిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అగ్ని టీం చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు.

## శివరాంపురం లో రెవెన్యూ సదస్సు

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి 07)




మండలంలోని శివరాంపురం నందు మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తహసిల్దార్ చిరంజీవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, మండల సర్వేయర్ సంజీవయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సహాయకులు, టిడిపి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రెవెన్యూ సంబంధించిన పలు అర్జీలను అధికారులకు అందచేశారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ చిరంజీవి తెలిపారు.

# కంభం లో దొంగల హల్చల్

– గంటల వ్యవధిలోనే పట్టుకున్న స్థానికులు

అగ్నిన్యూస్,కంభం(జనవరి 07)




పట్టపగలు మిట్ట మధ్యాహ్నము ఆసుపత్రి కీ వెళ్లి వచ్చే సరికే దొంగలు హల్చల్ చేశారు. ఇంటిలో డబ్బు, నగలు పోయాయని లబో దిబో మంటూ 100 కు ఫిర్యాదు చేశారు ఆ బాధితులు.ప్రకాశం జిల్లా కంభం పట్టణము లోని స్థానిక సాదుమియా వీధి లో మసీదుకు సమీపంలో షేక్ బీజాన్ అను మహిళ తమ తల్లికి బాగాలేదనీ పోరుమామిళ్ల నుండి వచ్చి కంభం లో ఉన్నటువంటి తమ తల్లిని ఆసుపత్రికి తీసుకెళ్ళింది. అయితే ఆసుపత్రికి వెళ్లి వచ్చే సరికి తాళము తీసేసి డబ్బులు,నగలతో సహ ఫోన్ పోయిందని వెంటనే 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది.ఇదిలా ఉంటే అనుమానం ఉన్న వ్యక్తి పై స్థానికుల తో కలసి వెతకగా దొంగిలించిన డబ్బులు నగలు దొరికాయి. అయితే ఫిర్యాదు చేసి మూడు గంటలైన పోలీసులు కన్నెత్తి చూడలేదని అటువైపుగా రాలేదని బాధితులు వాపోతున్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు – సీఐ సురేష్

అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 07)



పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్, చిన్న మసీదు వీధి వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహనదారులను దుకాణ యజమానులను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ మందలించారు. రోడ్డుకు ఇష్టానుసారంగా అడ్డంగా పెట్టిన వాహనాలను తొలగింప చేశారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ అత్యధికంగా ఉన్న నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ సురేష్ ప్రజలను, వాహన దారులను హెచ్చరించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదని స్థానిక దుకాణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

# నాన్నకు ప్రేమతో..

రిటైర్డ్ లెక్చరర్, సీనియర్ జర్నలిస్ట్
స్వర్గీయ వన్నంపల్లి నారాయణరావుకి నివాళి

అగ్నిన్యూస్, దోర్నాల (జనవరి 07)



ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రిటైర్డ్ లెక్చరర్ వన్నెం పల్లి నారాయణ 10వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వన్నెంపల్లి మహాలక్ష్మమ్మ ఆధ్వర్యంలో నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహా లక్ష్మమ్మ మాట్లాడుతూ చిన్నప్పటి నుండి మా నాన్న ఎన్నో అష్ట కష్టాలు పడి ఉత్తమ విద్యే ప్రధాన ధ్యేయంగా విద్యనభ్యసించి కళాశాల లెక్చరర్ స్థాయి వరకు వరకు ఎదగడం జరిగింది. అదే విధంగా ఆయన మా యొక్క కుటుంబంలో కూడా ప్రతి ఒక్కరిని చదివించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందనీ ఆయన మార్గదర్శనములో మేము ఈరోజుకు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత ఉద్యోగాలు సైతం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలంలో పనిచేసేటువంటి సీనియర్ జర్నలిస్టులు, ఇతర జర్నలిస్టులు పాల్గొని నారాయణ సార్ గురించి ఆయన యొక్క జీవన శైలి గురించి వివరించడం జరిగింది. నారాయణ సార్ జ్ఞాపకార్థంగా వారి కుమార్తె పాత్రికేయులకు చిన్న బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు డిపి ఏసయ్య, కాశిరెడ్డి, వెన్న వెంకటేశ్వర రెడ్డి, రావికింది రామారావు, చంద్రశేఖర్ రెడ్డి, రమణ,కిట్టు, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలలోనే రాజకీయాలు?

వార్తలు వినిపిస్తున్నాయి.అందుకు తగినట్లుగానే వెనుకబడిన ఈ ప్రాంతంలోని ఆ తహసిల్దార్ కార్యాలయం మూడు రికార్డులు ఆరు రూపాయలుగా దినదినం అభివృద్ధి చెందుతుంది. మరి ముఖ్యంగా మరో అధికారి మాత్రం తనకు ముడుపులు అందించడం లేదన్న నెపంతో క్రింది స్థాయికి చెందిన వారిని సైతం పూర్తిస్థాయిలో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం. మీ మాటలు సరే మరి నా మాటలు ఎక్కడ అంటూ బహిరంగంగానే క్రింది స్థాయి ఉద్యోగుల ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని సెలవు పెట్టె యోచనలో కొందరు క్రింది స్థాయి ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా పరిపాలన కృషి చేస్తుంటే నియోజకవర్గంలోని ఆ తహసిల్దార్ కార్యాలయం మాత్రం తమకేమీ అవి చెవికి ఎక్కవని నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారు.మేము కూడా ఈ ప్రాంతానికి రావడానికి ఖర్చు చేసుకొని ఉన్నామని వాటిని వసూలు చేసుకుని పోతామని అంటున్నారు. అంటే వెనుకబడిన ఈ ప్రాంత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏ అధికారి అయిన పేదలకు మేలు చేకూరిస్తే వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపెడితే సంబంధిత బాధితులు జీవితాంతం వారిని గుర్తు చేసుకుంటారు.... ఒక వర్గానికి ఒకలా మరొక వర్గానికి మరోలా బాధ్యత నిర్వహిస్తే ఎవరైనా కర్మ సిద్ధాంతాన్ని అవలంబించక తప్పదు. ఇప్పటికైనా అటువంటి అధికారులు వారి పద్ధతులు మార్చుకోవాలని భేషజాలకు పోయి బాధ్యతలు నిర్వహించి ప్రజల ముఖ్యంగా బాధితుల ఉసురు పోసుకోవద్దని కోరుతున్నారు. జిల్లా అధికారులైన ఒకసారి ఇటువంటి కార్యాలయాలపై దృష్టి పెట్టాలని నియోజకవర్గ ప్రజానీకం కోరుతున్నారు.దృష్టి సారించకుంటే ఇటువంటి అధికారుల పనితీరు వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఉంది.మరి అధికారులు నాయకులు స్పందిస్తారో..... లేకుంటే మేమింతే మారమంతే అన్న రీతిలో ప్రవర్తిస్తారో చూడాలి.

## బీసీ కార్పోరేషన్ రుణాల కోసం ధరఖాస్తు చేసుకోండి

ఎంపీడీవో నాసర్ రెడ్డి

అగ్నిన్యూస్, పెద్దదోర్నాల, (జనవరి 07):



2024–25 సంవత్సరానికి సంబందించిన బీసీ కార్పొరేషన్ ఇచ్చే సబ్సిడీ రుణాల కోసం బీసీలు, ఈబీసీలు ఈ నెల 8వ తేదీ నుంచి దరఖాస్తులు చేసుకోవాలని దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొత్తం 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సచివాలయాల్లో ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గొర్రెల పెంపకం, మినీ డెయిరీ, మోడ్రన్ పవర్ లాండ్రీ, ఆటో, టాటా ఏస్, వెదురు బుట్టల తయారీ, సెల్ ఫోన్ రిపేర్ వంటి 52 రకాల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దోర్నాల మండలానికి బీసీలకు 23 యూనిట్లు, ఈబీసీలకు 11 యూనిట్లు మంజూరయ్యాయని, వాటి వివరాలు సచివాలయాల నందు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని బీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆయన తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి 07)



ఎస్ టి యు మండల అధ్యక్షుడు కశ్శెట్టి వెంకట జగన్ బాబు, కార్యదర్శి ఎస్కె నజీర్ అహ్మద్ ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని హైస్కూల్ స్థాయిలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్టియు టీచర్స్ సహకారంతో అందజేస్తున్న స్టడీ మెటీరియల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ ఏడాది మార్చిలో జరగబోయే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా మెలగాలని వారు హితవు పలికారు. స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఈఏడాది మంచి ర్యాంకులు సాధించాలని వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షులు కశ్శెట్టి వెంకట జగన్ బాబు, కార్యదర్శి ఎస్కె నజీర్ అహ్మద్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంటక చేరికకు అట్టహాసంగా ఏర్పాట్లు

అగ్నిన్యూస్,మార్కాపురం : వైసీపీ కీలక నాయకుడు, మార్కాపురం మాజీ ఏఎంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తో పాటు పలువురు వైకాపా కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరవుతారు. పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న జువ్విచెట్టు సెంటర్ నుండి బైక్ ర్యాలీతో తరలి వెళ్లి సభావేదిక సౌజన్య ఫంక్షన్ హాల్లో కార్యక్రమం ఉంటుందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

... Enter to Learn - Leave to Serve ...

# AKVK

## Junior, Degree & PG College

Anjaiah Road - ONGOLE

Cell : 833104 1187, 833104 1188








Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)